క్లుప్తంగా

పోలీసులకు సత్కారం

మల్లాపూర్: గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా ముగిసిన నేపథ్యంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ నాచారం పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుతంగా నిమజ్జనాలు సాగేలా కృషికి చేసిన ఇన్‌స్పెక్టర్ రుద్వీర్‌కుమార్, ఎస్సై వెంకటయ్యను శాలువాతో సత్కరించారు. నాచారం డివిజన్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ సునీల్‌రెడ్డి, కో- కన్వీనర్లు బాలకృష్ణ, సంతోష్‌రెడ్డి, రేవంత్, కిషోర్, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు చేపట్టాలి

అల్వాల్: ఓల్డ్ అల్వాల్ శ్రీలక్ష్మీనగర్ కాలనీలో సీసీరోడ్డు నిర్మించాలని అల్వాల్ సర్కిల్ కార్యాలయంలోని ప్రజావాణిలో డీసీ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలో రోడ్డు సరిగ్గా లేక ఇబ్బందులు పడుతున్నామని, కాలనీలో డ్రైనేజీ లైన్ నిర్మాణం పూర్తైందని, ప్రస్తుతం సీసీరోడ్డు మంజూరు చేయాలని కోరారు. కాలనీ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, నారాయణ, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో తెలంగాణ ఉద్యమకారుడి మృతి

అల్వాల్: తెలంగాణ ఉద్యమకారుడు విలియం అనారోగ్యంతో బొల్లారంలోని తన నివాసంలో మృతిచెందాడు. పలువురు మలిదశ ఉద్యమకారులు ఆయన నివాసానికి వెళ్లి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ వాటర్ రీసోర్సెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ మాట్లాడుతూ.. విలియం 1969 ఉద్యమకాలం నుంచి మలిదశ ఉద్యమం వరకు అలుపెరుగని ఉద్యమకారుడిగా జీవితం కొనసాగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా తన వ్యక్తిగత జీవితం కుటుంబాన్ని వదిలి ఉద్యమం కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఉద్యమకారుల ఫోరం చైర్మన్ చీమ శ్రీనివాస్, ఉద్యమకారులు రాందాస్, నిర్మల, మురుగేష్, అల్వాల్ మాజీ మున్సిపల్ చైర్మన్ జీవన్, నాయకులు కృష్ణ, శోభన్‌బాబు, దయాకర్, సురేందర్‌రెడ్డి, అశోక్‌కుమార్, సుధీర్, సంతోష్, వెంకటేష్‌యాదవ్, నరేష్, ముత్యాలు, చంద్రశేఖర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

జీవో-99ను సవరించాలని ఎమ్మెల్యేకు వినతి


ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న మాలమహానాడు ప్రతినిధులు


ఎమ్మెల్యేతో రజక సంఘం సభ్యులు

అల్వాల్: జీవో-99 సవరణ కోసం జాతీయ మాలమహానాడు ప్రతినిధులు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. సోమవారం జిల్లా ప్రతినిధులు మాట్లాడుతూ.. జీవో -99ను సవరించాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యేకు వివరించారు. రోస్టర్ విధానంలో జరుగుతున్న అసమానతలు, ఎస్సీకులాల్లోని వివిధ వర్గాలకు అన్యాయం జరుగుతున్న విషయాన్ని వినతిపత్రంలో పేర్కొన్నామన్నారు. జిల్లా కన్వీనర్ పరశురాములు, ఎస్సీ, ఎస్టీ (పీవోఏ) యాక్ట్ మెంబర్ శరణగిరి, ఆంజనేయులు, మురళి, నాగరాజు, సతీష్, తిరుపతయ్య, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వరద నీటి సమస్యను పరిష్కరించాలి

కొంపల్లి 'ఏఆర్‌కే మెజిస్టిక్ అర్బన్ ఓక్స్' అపార్ట్‌మెంట్ వాసులు సోమవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిశారు. కాలనీలో తాత్కాలికంగా ఉండే వరద నీటి సమస్యల పరిష్కారానికి స్ట్రామ్ వాటర్ డ్రైనేజీలైన్ నిర్మించాలన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బీఆర్ఎస్ నేతలు జోలి రమేష్, లక్ష్మణ్‌యాదవ్, ప్రశాంత్‌రెడ్డి, హనుమాన్ చారి, సతీష్, కాలనీవాసులు సాయిప్రియ, భవాని, దుర్గ, మనోహర్, హమీద్ తదితరులున్నారు.

రజక సంఘం స్థలాన్ని పరిరక్షించండి..

గౌతంనగర్: డివిజన్ అన్నపూర్ణ సొసైటీ వద్ద గల రజక సంఘం స్థలాన్ని కాపాడాలని కోరుతూ రజకసంఘం సభ్యులు సోమవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. గౌతంనగర్ అన్నపూర్ణ సొసైటీని ఆనుకుని ఉన్న రజక సంఘం స్థలాన్ని కొంతమంది కబ్జా చేస్తున్నారన్నారు. నాగేష్, మాధవి, తెలంగాణ యువజన సంఘం మల్కాజిగిరి అధ్యక్షుడు కిరణ్‌కుమార్, శంకర్, రమేష్, వెంకటేష్, శ్రీకాంత్, నర్సింహ, భాస్కర్, యాదగిరి, నాగయ్య, రాంచందర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై కార్పొరేటర్ సమీక్ష


ఇంజనీరింగ్ అధికారులతో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

కుషాయిగూడ: డివిజన్‌లో నిలిచిపోయిన పనులను ప్రారంభించి అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అధికారులకు సూచించారు. సోమవారం రెడ్డికాలనీలోని ఆమె కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రతిపాదనలపై అధికారులతో సమీక్షించారు. అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేసినందుకు అధికారులను అభినందించారు. ఇంజనీరింగ్ డీఈ బాలకృష్ణ, ఏఈ అభిషేక్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు ప్రవీణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్ తహసీల్దార్ కార్యాలయం మార్పు

అల్వాల్: అల్వాల్ మండల తహసీల్దార్ కార్యాలయం ఫాదర్ బాలయ్యనగర్‌లోని లయోలా స్కూల్ భవనంలోకి మార్చినట్లు అల్వాల్ మండల తహసీల్దార్ రాములు తెలిపారు. పాత అల్వాల్ అంబేద్కర్‌నగర్‌లో కొనసాగుతున్న మండల కార్యాలయం సోమవారం నుంచి ఫాదర్ బాలయ్యనగర్‌లోని గతంలో లయోలా స్కూల్ నిర్వహించిన భవనానికి మార్చామన్నారు. అల్వాల్ మండలవాసులు ఈ మార్పును గమనించి రెవెన్యూ సేవలు పొందాలన్నారు.

మల్కాజిగిరి: కాలనీల్లో ఉన్న చిన్న చిన్న పార్కులను అభివృద్ధి చేయాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ.. డివిజన్‌లో అనేక చిన్న పార్కులు ఉన్నాయని, అవి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అవసరమన్నారు. కాలనీల్లో ఉన్న ప్రభుత్వ స్థలాల్లో పార్కులను ఏర్పాటు చేసి గ్రంథాలయాలను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అనేకమంది ఇంటి నిర్మాణానికి దరఖాస్తు చేసుకున్నా.. అనుమతి ఇవ్వడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. అర్హులకు వెంటకే అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. టౌన్‌ప్లానింగ్, ఇంజినీరింగ్ విభాగంలో కొంత మంది అధికారుల పనితీరు అధ్వానంగా ఉందని సమీక్ష నిర్వహించాలని సూచించారు.

స్థానిక సమస్యలపై సీపీఐ నిరసన

మల్కాజిగిరి: సర్కిల్ పరిధిలో రహదారులు, డ్రైనేజీలకు మరమ్మతులు చేపట్టాలని మల్కాజిగిరి సీపీఐ పార్టీ డిమాండ్ చేసింది. సోమవారం సర్కిల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి డీసీ జకియా సుల్తానాకు వినతిపత్రం అందజేశారు. జిల్లా కౌన్సిల్ సభ్యుడు దశరథ్, మల్కాజిగిరి మండల కార్యదర్శి, సహాయ కార్యదర్శిలు యాదయ్య, నాగరాజులు మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలోని పలు కాలనీల్లో వర్షాల కారణంగా రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. సమస్యలపై స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సీపీఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చకిషన్ ఆధ్వర్యంలో సోమవారం పీర్జాదిగూడ నగర పాలక కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు.

కాప్రా: ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని సీపీఐ నేతలు సోమవారం కాప్రా సర్కిల్ డిప్యూటీ కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వీఎస్. బోస్ మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. సత్వరమే మరమ్మతులు చేపట్టి మౌలిక వసతులు పునరుద్ధరించాలన్నారు.

వరుస చోరీలు..!

అనుమానితులను పోలీసులకు అప్పగించిన స్థానికులు

మేడిపల్లి: బోడుప్పల్‌లో వరుసగా మూడు ఇళ్లల్లో చోరీలతో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరిని స్థానికులు మేడిపల్లి పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్ అంబేద్కర్‌నగర్ కాలనీకి చెందిన బానోత్ వినోద్‌కుమార్ గతనెల 23న కుటుంబసభ్యులతో కలిసి తన సొంతూరు మహబూబాద్‌కు వెళ్లాడు. తిరిగి ఆదివారం వచ్చి చూసేసరికి ఇంట్లో బీరువాలో ఉన్న రెండు తులాల బంగారు వస్తువులు, వెండి, ల్యాప్‌టాప్ కనిపించలేదు. దీంతో బాధితుడు దొంగతనం జరిగిందని గ్రహించి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇంటితాళాలు వేసి గణేష్ నిమజ్జనం కోసం వెళ్లిన మరో రెండిళ్లల్లో చోరీ జరిగినట్లు సమాచారం. అదేరోజు సుమారు 3 గంటల ప్రాంతంలో చోరీ జరిగిన సమీపంలో అనుమానాస్పదంగా బ్యాగులు వేసుకుని తిరుగుతూ.. కనిపించిన ఇద్దరిని స్థానికులు పట్టుకుని వారి వద్ద ఉన్న బ్యాగులో వెతకగా.. చిన్న రాడ్‌తో పాటు కొన్ని అనుమానాస్పద వస్తువులు కనిపించాయి. దీంతో స్థానికులు వారిని పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

అల్వాల్ తహసీల్దార్ కార్యాలయం మార్పు

అల్వాల్: అల్వాల్ మండల తహసీల్దార్ కార్యాలయం ఫాదర్ బాలయ్యనగర్‌లోని లయోలా స్కూల్ భవనంలోకి మార్చినట్లు అల్వాల్ మండల తహసీల్దార్ రాములు తెలిపారు. పాత అల్వాల్ అంబేద్కర్‌నగర్‌లో కొనసాగుతున్న మండల కార్యాలయం సోమవారం నుంచి ఫాదర్ బాలయ్యనగర్‌లోని గతంలో లయోలా స్కూల్ నిర్వహించిన భవనానికి మార్చామన్నారు. అల్వాల్ మండలవాసులు ఈ మార్పును గమనించి రెవెన్యూ సేవలు పొందాలన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం



మేడిపల్లి: గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్ దేవేందర్ నగర్ ఫేజ్-2లో మహారాష్ట్రకు చెందిన కంబ్లె మాధవ్(39) కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. సోమవారం చెంగిచెర్ల చౌరస్తా వద్ద వరంగల్ హైవేలో గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందాడు. మృతుడి బంధువుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ప్రత్యేక పూజలు

గౌతంనగర్: డివిజన్ మల్లికార్జుననగర్‌లోని మల్లన్న దేవాలయంలో సోమవారం టీటీడీ తెలంగాణ స్థానిక సభ్యులు బీవీ.రమణారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పండితులచే వేద ఆశీర్వచనాలు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'సీఎస్‌ఐఆర్'తో పేదలకు చేయూత



కుషాయిగూడ: 'సీఎస్ఐఆర్' (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ)లో భాగంగా పేదలకు చేయూతనందించాలన్నదే తమ లక్ష్యమని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) టెక్నికల్ డైరెక్టర్ (ఓఎస్) డాక్టర్ అనేష్‌కుమార్‌శర్మ అన్నారు. సీఎస్ఐఆర్‌లో భాగంగా ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఏఐఐఎంఎస్) ఆర్ఓ వాటర్ బాట్లింగ్ ప్లాంట్‌ను విరాళంగా సమకూర్చామన్నారు. ఈ మేరకు ఏఐఐఎంఎస్ డైరెక్టర్ డాక్టర్ ఎం. శ్రీనివాస్‌కు ప్లాంట్‌తో పాటు ఆసుపత్రికి 50 వీల్‌చైర్లను కూడా అందజేశారు. అనేష్ మాట్లాడుతూ.. ఆసుపత్రిలో కనీస సదుపాయాల కల్పనకు ఈసీఐఎల్ అందిస్తున్న చేయూత అభినందనీయమని ఏఐఐఎంఎస్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ కొనియాడారు. ఎన్‌జెడ్ డిఫెన్స్ రిటైర్డ్ జనరల్ మేనేజర్ బ్రిగేడియర్ రాహుల్ మల్లిక్, ఏజీఎం కల్నల్ రోహిత్ మెహ్రూత్రా, సీఎంఓ డాక్టర్ వేణుగోపాల్, హేమంత్‌కుమార్‌సింగ్, సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.